క్లుప్తంగా

57 ప్లాట్లపై నిషేధం తొలగింపు



కలెక్టర్‌ను సత్కరిస్తున్న ప్లాట్ల యజమానులు

తిరుపతి అర్బన్ : చెన్నయ్యగుంట లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 194-6ఏలోని శేషాచలం హిల్ వ్యూ తుడా లేఅవుట్ ఫేస్-2లోని 57ప్లాట్లను నిషేధ జాబితా నుంచి అధికారులు తొలగించారు. దీంతో ప్లాట్ల యజమానులు శనివారం మర్యాదపూర్వకంగా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. మోహన్‌రావు, రామశర్మ, రాజేంద్రప్రసాద్, లక్ష్మి, కార్తీక్, రమణ, ప్రభాకర్ రెడ్డి, జ్యోతి కృష్ణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

తిరుపతి సిటీ : ఎస్వీయూలో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవంలో భాగంగా శుక్రవారం జరిగిన పలు రకాల సాంస్కృతిక పోటీలలో ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు, ప్రశంసాపత్రాలు పొందారు. శనివారం ఈ మేరకు ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపల్ సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. కొండలరావు, కోటేశ్వరయ్య పాల్గొన్నారు.

వకుళమాతకు పట్టువస్త్రాల సమర్పణ



పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న గోపీనాథ్‌రెడ్డి

తిరుపతి రూరల్ : తిరుమల శ్రీవారి తల్లి వకుళమాతకు శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా బీజేపీ నేత గుండాల గోపీనాథ్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అధికారులు ఈ మేరకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

శివశంకర్‌కు డాక్టరేట్



పురస్కారం అందుకుంటున్న శివశంకర్

తిరుపతి సిటీ : మాక్స్ హెల్త్‌కేర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ జొన్నలగడ్డ శివ శంకర్‌కు అమెరికన్ డెలవర్ స్టేట్ యూనివర్సిటీవారు డాక్టరేట్ ప్రదానం చేశారు. డయాగ్నొస్టిక్ హెల్త్ కేర్ ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యసేవలందిస్తున్నందుకు ఆయనకు పురస్కారం అందించారు. చెన్నై లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో అవార్డును ప్రదానం చేశారు.

అందరి భాగస్వామ్యంతో 'స్వచ్ఛాంధ్ర'



ర్యాలీలో ఎమ్మెల్యే, కమిషనర్ తదితరులు

తిరుపతి తుడా : ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శనివారం బాబు జగజ్జీవన్ రామ్ పార్కులో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మౌర్య, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

డీఎస్సీలో నారాయణ అభ్యర్థుల ప్రతిభ



డీఎస్సీలో ప్రతిభ చూపిన అభ్యర్థులు

తిరుపతి సిటీ: స్థానిక గాంధీరోడ్డులోని నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్‌లో రాష్ట్రస్థాయిలో 80శాతం మంది అభ్యర్థులు ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించారని డైరెక్టర్ నారాయణ తెలిపారు. సరేఖ, ఉషారాణి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారని తెలిపారు. వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 1000 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఆయన ఘనంగా సత్కరించి సన్మానించారు.

వేడుకగా సహస్ర కలశాభిషేకం



తిరుపతి కల్చరల్ : శ్రీకోదండరామాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు స్వామివారికి హనుమంత వాహన సేవను వైభవంగా జరిపించారు. ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ రవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

విధి వంచితులను ఏడిపింఛెన్!

- నిర్దాక్షిణ్యంగా దివ్యాంగుల పెన్షన్లు తొలగింపు
- ప్రభుత్వ నిర్వాకంపై వెల్లువెత్తిన విమర్శలు
- అభాగ్యులపై కక్ష సాధిస్తున్నారని మండిపడుతున్న ప్రజలు



అభాగ్యులపై కూటమి ప్రభుత్వం కక్షగట్టింది. అంగవైకల్యంతో బాధపడుతున్న వారిని ఆవేదనకు గురిచేసింది. విధి వంచితులనే కనికరం కూడా లేకుండా పెన్షన్ తొలగించి ఏడిపిస్తోంది. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల బతుకులను వీధిన పడేసింది. ఒక్క రామచంద్రాపురం మండలంలోనే 756 మందికి గాను 236 మంది పింఛన్లను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసింది. సొంతంగా దైనందిన పనులు చేసుకోలేని వారితో నిరంకుశంగా వ్యవహరించింది. అవయవాలు లేని వారికి సైతం వైకల్యం శాతం తగ్గించి మనోవేదనతో అలమటించే దుస్థితిని కల్పించింది. ఈ క్రమంలో సర్కారు తీరుపై సామాన్యుడు సైతం మండిపడుతున్నాడు. ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న వారిని పొట్టగొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాడు.

– రామచంద్రాపురం



• ఈ చిత్రంలో కనిపించే వ్యక్తి టి.మునీశ్వర్. రామచంద్రాపురం మండలం టీవీ సఫార్లు గ్రామం. ఆ కుటుంబంలో మునీశ్వర్ చిన్నాన్న, పెదనాన్న పిల్లలలో నలుగురు బధిరులు ఉన్నారు. మునీశ్వర్ గత 15 ఏళ్లుగా ప్రభుత్వం నుంచి పింఛన్ పొందుతున్నాడు. ఆ డబ్బులతో కుటుంబ పోషణకు చేదోడుగా నిలుస్తున్నాడు. ఈ క్రమంలో తన పింఛన్ తొలగించారని నోటీసు ఇవ్వడంతో ఆందోళన చెందాడ. వారం రోజులుగా పిచ్చివాడిలా తిరుగుతూ కనపడిన వారి దగ్గరకు వెళ్లి సైగలు చేస్తూ రోదిస్తున్నాడు. ఇలాంటి వారి పింఛన్లు తొలగించడంపై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సైతం మండిపడుతున్నారు.



• ఈ చిత్రంలోని ఆమె పేరు సుభాషిణి. రామచంద్రాపురం మండలం మిట్ట కండ్రిగ గ్రామం. 15 ఏళ్ల క్రితం మూర్ఛవ్యాధి రావడంతో ప్రమాదవశాత్తూ మంటల్లో పడిపోయింది. దీంతో సుభాషిణి శరీరమంతా తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో ఆమె ఎడమ చేతి వేళ్లను తొలగించారు. వ్యవసాయ కూలీగా పనిచేసే సుభాషిణికి చేతి వేళ్లను తొలగించడంతో ఉపాధి కోల్పోయి అవస్థలు పడింది. అయితే అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో పింఛను మంజూరు చేశారు. ప్రస్తుతం ఇదే చంద్రబాబు ప్రభుత్వంలో పింఛను తొలగించడం ఏంటంటూ ఆమె మండిపడుతోంది.



• ఈ వృద్ధురాలి పేరు పళ్లెం జయమ్మ. రామచంద్రాపురం మండలం రామానాయుడు కండ్రిగ గ్రామం . పుట్టుకతోనే కుడి చేతికి వేళ్లు లేకుండా అంగవైకల్యంతో జన్మించింది. కూలి పని చేసి జీవనం సాగిస్తోంది. గత 20 ఏళ్లుగా పింఛన్ డబ్బులే కుటుంబ, అనారోగ్య ఖర్చులకు ఆధారంగా ఉండేది. పింఛన్ రూ.200 ఉన్నప్పటి నుంచి ఈమె తీసుకుంటోంది. అయితే వయసుడిగిన సమయంలో ఉన్న ఒక ఆధారాన్ని తీసివేయడంతో వృద్ధురాలు కన్నీటి పర్యంతమవుతోంది.



• ఈమె పేరు ఎద్దుల రజని. రామచంద్రాపురం మండలం మోహంతు వారిపల్లె. పోలియో రావడంతో ఎడమ కాలు చిన్నదైయిపోయింది. అంగవైకల్యాన్ని అనుభవిస్తూ కుటుంబానికి భారంగా మారింది. అయితే 25 ఏళ్లకు ముందు అప్పటి ప్రభుత్వం పింఛను మంజూరు చేయడంతో ఆ నగదు ఆమెకు ఆధారంగా నిలిచింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ పింఛనను నిలిపివేయడంతో రజని దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇప్పటికే కుటుంబానికి భారంగా మారానని, ఇక వచ్చే పింఛను కూడా నిలిపేస్తే తాను ఎలా బతకాలంటూ ఆందోళన చెందుతోంది.



నోటీస్ బోర్డు

- ఎస్వీయూ పరిధిలోని తారకరామ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.
- యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు బాలల నవలలు ఆవిష్కరణ సభ.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన



మాట్లాడుతున్న శివాజీ తదితరులు

తిరుపతి రూరల్ : పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగం వారు పర్యావరణ పరిరక్షణపై శనివారం తుమ్మలగుంటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేవ్ తిరుపతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు డాక్టర్ శివాజీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆదర్శ రైతు బాపన్న, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద, ఎగ్జామ్స్ డీన్ ప్రొఫెసర్ కె. అనురాధ, ప్రొఫెసర్ డాక్టర్ టి. సీతా కుమారి, డాక్టర్ సునీత, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, తుమ్మలగుంట స్కూల్ హెడ్ మాస్టర్ భారతి పాల్గొన్నారు.

అలరించిన కళా ప్రదర్శన



చిన్నారుల నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్ : ప్రేరణ హెల్పింగ్ సొసైటీ 18వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం రాత్రి మహతి కళాక్షేత్రంలో ప్రత్యేక ప్రతిభావంతులు ప్రదర్శించిన నృత్య, గాన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జవజీవన్, పాస మనోవికాస్, అక్షయ క్షేత్రం, రాస్, ఎస్వీ డెఫ్ అండ్ డమ్ స్కూల్ వంటి వివిధ సంస్థలకు చెందిన సుమారు 90 మంది ప్రత్యేక ప్రతిభావంతులు ప్రదర్శనలు చేసి సభికులను అబ్బుర పరిచారు. డీఎస్పీ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రేరణ హెల్పింగ్ సొసైటీ సేవా పరంపర కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. సొసైటీ ప్రతినిధులు ఆకాష్, దివ్యవాణి, హేమప్రియ, జయసూర్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'చవితి' వేడుకలు



మాట్లాడుతున్న సామంచి శ్రీనివాస్

తిరుపతి కల్చరల్ : వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వినాయక ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఉత్సవ కమిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి వేడుకలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన నీటిని చెరువులో నింపే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వెల్లడించారు. వినాయక చవితి తర్వాత 5వ రోజు, 9వ రోజు నిమజ్జనోత్సవం నిర్వహించుకునేందుకు మండప నిర్వాహకులు సన్నద్ధం కావాలని సూచించారు. వినాయక సాగర్, చెన్నాయగుంట చెరువు, దామినేడు చెరువు వద్ద నిమజ్జనానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారని వివరించారు.

తాగునీటి సమస్యపై ఆగ్రహం



వాటర్ క్యాన్ తెస్తున్న విద్యార్థి

చంద్రగిరి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.తేజ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలోని వాటర్ ప్యూరిఫైయర్ చాలా రోజులుగా పని చేయడం లేదన్నారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు బయట నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు అర కిలోమీటర్ నుంచి క్యాన్లు మోసుకుని కాలేజీకి రావాల్సి వస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలు బయటకు రాకూడదనే దురుద్దేశంతోనే విద్యార్థి సంఘాలు కళాశాలలోకి వెళ్లకుండా చీకటి జీఓలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళాశాల అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

దివ్యాంగులకు అండగా ఉంటాం

- తొలగించిన పింఛన్లు పునరుద్ధరించకుంటే ఉద్యమిస్తాం
- జిల్లాలో 7425 పెన్షన్లు తొలగింపు దారుణం
- సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పించిన అభినయ్



తిరుపతి 3వ డివిజన్‌లో సచివాలయ సెక్రటరీకి వినతిపత్రం సమర్పిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : దేవుడు చిన్నచూపుతో అంగవైకల్యంతో పుట్టిన దివ్యాంగుల పట్ల చంద్రబాబు దారుణంగా వ్యవహరిస్తున్నారని, వారి పెన్షన్లను తొలగించడం దుర్మార్గమని, వెంటనే పునరుద్ధరించకుంటే ఉద్యమిస్తామని వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌ రెడ్డి హెచ్చరించారు. శనివారం తిరుపతి నగరంలోని 50 డివిజన్లలో సచివాలయ సెక్రటరీలను భూమన అభినయ్‌రెడ్డితో పాటు ఆయా కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ శ్రేణులు కలిసి తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలంటూ వినతిపత్రాలు సమర్పించారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నమ్మి ఓట్లు వేసి మోసపోయిన ప్రజలు సంక్షేమ పథకాలు పొందలేక, తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా వస్తున్న దివ్యాంగుల పింఛన్లను తొలగించడం దుర్మార్గమని మండిపడ్డారు. జిల్లాలో 7,425 మంది దివ్యాంగుల పెన్షన్లను తొలగించారని, ఒక్క తిరుపతిలో 436 పెన్షన్లను తొలగించి కడుపుకొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కలాంగులకు వచ్చే పెన్షన్ వారి పోషణ, మందులు ఇతరత్రా వాటికి వినియోగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. దీంతో పాటు సదరం సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వం కల్పించే రాయితీలను కూడా కోల్పోతారని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మహానేత వైఎస్సార్ పెన్షన్లను అందించారని, తండ్రి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని పెన్షన్లను ఇచ్చారని తెలిపారు. దివ్యాంగులకు అండగా ఉంటామని, పింఛన్లు పునరుద్ధరించే వరకు పోరాటం తప్పదని స్పష్టం చేశారు.



సచివాలయ సెక్రటరీలకు వినతిపత్రాలను సమర్పించి నినాదాలు చేస్తున్న కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షులు

ఆర్టీసీ స్థలం లీజుపై అవగాహన రేపు

తిరుపతి అర్బన్ : తడ సమీపంలోని 3.76 ఎకరాల ఆర్టీసీ స్థలం లీజుకు ఇచ్చేందుకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు తడ కండ్రిగలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు డీపీటీఓ జగదీష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం స్థలం లేదా కొంత మేరకు ఐదేళ్లపాటు లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సదస్సులో పూర్తి వివరాలను తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9000345360, 9959225663 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పార్కు మరమ్మతులకు వినతి

తిరుపతి కల్చరల్ : బైరాగిపట్టెడలోని జగజ్జీవన్ రామ్ పార్కులో మరమ్మతులు చేపట్టాలని కస్తూర్బా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు కోరారు. శనివారం ఈమేరకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిషనర్ మౌర్యకు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వేళ వందలాది మంది వాకర్స్, పిల్లలు, వృద్ధులు పార్కుకు వస్తుంటారని తెలిపారు. పాడైన బెంచీలు, లైటింగ్, నడక మార్గాలను పునరుద్ధరించాలని సూచించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘు, సభ్యులు రెడ్డెప్ప, మురళీకృష్ణ పాల్గొన్నారు.

పింఛన్ల పునరుద్ధరణకు డిమాండ్

తిరుపతి కల్చరల్ : జిల్లాలో రద్దు చేసిన దివ్యాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో డాక్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం అదే వైద్యులను అడ్డుగా పెట్టి జిల్లాలో 30 వేల మంది దివ్యాంగుల పొట్టను కూటమి ప్రభుత్వం కొట్టేసిందని ఆరోపించారు.


ఘనంగా అంతరిక్ష దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పాకాల : మండలంలోని మొగరాల జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ఘనంగా అంతరిక్ష దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం ఆదికేశవులు, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు వనపర్తి వెంకట సిద్దులు ఆధ్వర్యంలో రాకెట్ నమూనాలతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, విజ్ఞాన పోటీ పరీక్ష చేపట్టారు. విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు. సుల్తాన్, బాబు, రామమూర్తి, ప్రమోదిని, విమాల విక్టోరియా, నీరజ, శైలజ, మోహన్‌రావు, హరి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు



బహుమతులు అందుకున్న విద్యార్థినులు

తిరుపతి కల్చరల్ : నేషనల్ స్పేస్ డే సందర్భంగా 'అంతరిక్ష వైజ్ఞానిక సంబరాలు-2025' పేరుతో విశ్వం, భూమి ఎలా ఏర్పడ్డాయి- అంతరిక్ష ప్రయోగాలు అనే అంశంపై వేమన విజ్ఞాన కేంద్రంలో 9,10 తరగతి విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక శనివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. ఈ పోటీలో సుమారు 3వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రమంలో విజేతలకు సర్టిఫికెట్, జ్ఞాపిక బహూకరించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సుంకర రెడ్డెప్ప, రఫీ, బిర్లా నాయుడు, నాగేశ్వర్, రోటరీ క్లబ్, సైన్స్ ఫోరమ్స్ నేతలు, పురుషోత్తంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సోము, రవికుమార్ పాల్గొన్నారు.

పేరూరు చెరువు పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న అధికారులు, ఎంపీపీ చంద్రమోహన్‌రెడ్డి

తిరుపతి రూరల్ : పేరూరు చెరువును కాలుష్యం నుంచి కాపాడాలని ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఇటీవల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. శనివారం ఈ మేరకు శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పేరూరు చెరువును సందర్శించారు. మురుగు నీరు కలవడం వల్ల చెరువు కలుషితమవుతోందని గుర్తించారు. చెరువుకు చేరుతున్న మురుగునీటిని శుద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకెళతామని వెల్లడించారు. ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ నరేంద్రకుమార్, డీఈ ఉపేంద్రరెడ్డి, ఏఈ హిమంతు చౌదరి పాల్గొన్నారు.

టంగుటూరికి ఘన నివాళి



ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ

తిరుపతి సిటీ : ఎస్వీయూలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.పరిపాలనా భవనం ఎదుట ప్రకాశం పంతులు విగ్రహానికి వీసీ ఆచార్య అప్పారావు , రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పూల మాల వేసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ ఎస్వీయూకి 1954లో రూపకల్పన చేసిన మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య పద్మావతి, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, సెక్రటరీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న చిగోరా నిర్వాహకులు

చిగోరాలో..

తిరుపతి కల్చరల్: చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ సీనియర్ అసిస్టెంట్ పీఆర్ఎల్ కుమార్, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం ప్రతినిధి హనుమంతరావు, రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

వినాయకసాగర్‌లో పూడికతీతకు వినతి



అదనపు కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

తిరుపతి తుడా: వినాయక్‌సాగర్‌లో పూడిక తీయించాలని కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు కోరారు. శనివారం ఈ మేరకు కార్పొరేషన్ అదనపు కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులుతో కలిసి ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాల నిమజ్జనం చేసే కోనేరు పూడిక తీయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. పూడిక తీయకుండానే నీటిని నింపేశారని మండిపడ్డారు. . ఇప్పటికైనా నిమజ్జన కోనేరులో పూడికతీతకు చర్యలు తీసుకోవాలని కోరారు. నేతలు కంభంపాటి మురళీకృష్ణ, కళంధర్, ఐరాల లోకేష్, జ్యోతీశ్వర్ నాయక్, తలారి గోపీచంద్, కృష్ణమూర్తి, గొడుగుచింతల గోపి, తవన్ కల్యాణ్, దాసరి చిరంజీవి పాల్గొన్నారు.

ముఖ్య ప్రకటన

[illegible] శ్రీ యు.రామచంద్రారెడ్డి గారి కుమారుడు శ్రీ యు.సుబ్రమణ్యంరెడ్డి ప్లాటు నెం.8, [illegible] తిరుపతి జిల్లాలో నివసించు [illegible] శ్రీ కె.[illegible]రెడ్డి గారి కుమారుడు శ్రీ కె.[illegible] [illegible] గ్రామము, [illegible] పోస్టు, [illegible] మండలము, తిరుపతి జిల్లాలో నివసించు అతని వద్ద ఈ క్రింది షెడ్యూలులో కనబరచిన వ్యవసాయ భూమిని విక్రయ అగ్రిమెంటు తేది: 12.06.2023న [illegible] రూ.2,82,69,000/- [illegible] రూ.90,00,000/- [illegible] తేది:12.09.2025 సంవత్సరము లోపల [illegible] శ్రీ కె.[illegible] [illegible]

షెడ్యూలు:- [illegible] శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లాగా [illegible] తిరుపతి రూరల్ సబ్ డి., [illegible] మండలం, నెం.20[illegible] [illegible] గ్రామ రెవిన్యూ [illegible] సర్వే నెం. [illegible] ఎ.2-41 సెంట్లకు [illegible] 0.97[illegible] [illegible] వివరములు:- [illegible] కె.[illegible]రెడ్డి గారి భూమి, [illegible] గారి భూమి, [illegible] జి.పురుషోత్తంరెడ్డి గారి భూమి, పశ్చిమం: సర్వే నెం.34/1 గల భూమి. ఈ హద్దులు మధ్యన గల విస్తీర్ణం ఎ.2-41 సెంట్లు గల భూమి పూరా విక్రయ అగ్రిమెంటు. [illegible] పంచాయతీ పరిధిలో కలదు.

జి.సుబ్రమణ్యం, B.A., B.L.,
టి.చాముండేశ్వరి, B.A., L.L.B.,
అడ్వకేట్స్, తిరుపతి, సెల్: 94400 07354